NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
సోమవారం
10-2-2025
03



# స్థానిక ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం జలక్ ఏకగ్రీవాలకు చెక్




**కూకట్ పల్లి ఫిబ్రవరి 9 నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక ముఖ్య కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తుంది ఏకగ్రీవాలు లేకుండా ఒక్క నామినేషన్ నమోదైన నోట ను రెండో పోటీదారుగా పేర్కొంటూ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది ఈ విధానం ఇప్పటికే హర్యానా మహారాష్ట్ర లో అమల్లో ఉంది దీనిపై ఈనెల 12వ తేదీన రాజకీయ పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం చర్చించనుంది అయితే అన్ని పార్టీలు ఒకే చెప్పిన ప్రభుత్వం అంగీకరిస్తుందా లేదా అనేది ఆసక్తిగా మారింది. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం ఎటువంటి నిర్ణయం తీసుకోనుందని విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ప్రజల్లో నాయకుల పట్ల వ్యతిరేకత నోట ద్వారా బయటపడనుందని దానిని అమల్లోకి తీసుకురావాలని అలా తీసుకువస్తే రాజకీయ నాయకుల పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందని అర్థమవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో మూడు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు

### భక్తుల సౌకర్యార్థం భారీ ఏర్పాటు చేయాలని కమిటీ తీర్మానం



**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ తీర్మానం చేశారు. నేడు ఆలయంలో జరిగిన కమిటీ సమావేశంలో ఉత్సవాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 25 నుంచి 27 వరకు ఉత్సవాలు నిర్వహించాలని అదేవిధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆలయం ధ్వజస్తంభం ముందు నిర్మించిన రాజగోపురం పనులు ఇంకా పూర్తి కాలేదు దీంతో భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయంగా ఆలయంలోకి భక్తులను అనుమతించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. ఆలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న తరుణంలో నిర్మించిన రాజగోపురం ప్రారంభోత్సవం ఉగాది తర్వాత ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిటీలో చర్చించారు.

# శ్రీ శ్రీ శ్రీ పార్వతి సిద్ధి రామేశ్వర స్వామి వారి నవమ వార్షికోత్సవ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 09:**

మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం వాడి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి సిద్ధి రామేశ్వర స్వామి వారి దేవాలయ%శీ% నవమ వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిని గ్రామ నాయకులు సాదరంగా ఆహ్వానించి,ఆలయ ప్రాంగణం లో వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు,అనంతరం ఎమ్మెల్సీ కి వేద పండితులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి గ్రామస్తులు ఎమ్మెల్సీ ని శాలువతో ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ పాడిపంట లతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ మాధవా నంద స్వామి ని ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన మాదవానంద స్వామి వారు భక్తులను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి,నర్సింలు, రాజు,బిక్షపతి,మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రావు, తాజా మాజీ సర్పంచులు యామిరెడ్డి,మహిపాల్ రెడ్డి, శ్రీను నాయక్,సాయగౌడ్ తోపాటు నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# కేసీఆర్ సహా అందరం పాల్గొంటాం! సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

### కులగణన సర్వే మొత్తం తప్పుల తడకగా ఉందని విమర్శ

### బీసీల గొంతు కోసేలా ప్రభుత్వం వ్యవహరించటం తగదు



**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుటబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక డిమాండ్ పెట్టారు.ఆదివారం తెలంగాణ భవన్ ఎదుట కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన రీసర్వే చేపడితే కేసీఆర్ సహా అందరం అందులో పాల్గొంటామని సవాల్ చేశారు. మొన్న చేసిన కులగణన సర్వే మొత్తం తప్పుల తడకగా ఉందని విమర్శించారు. బీసీల గొంతు కోసేలా ప్రభుత్వం వ్యవహరించటం తగదని అన్నారు.బీసీ జనాభాను ఐదున్నర శాతం తగ్గించారని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కులగణన సర్వే తమకు చిత్తు కాగితంతో సమానమని కీలక వ్యాఖ్యలు చేశారు.శాస్త్రీయంగా మళ్లీ రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్లు ఇస్తామన న్నారు.. ఐదేళ్లలో బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తున్నారని గుర్తుచేశారు. బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని ఒక వేళ వెళ్తే ప్రజలు తరిమి కొడతారని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్రజలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకునే వారని ఆరోపించారు.తెలుగుభాష లో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని చెప్పారు.

# ఢిల్లీలో ఆమ్ ఆద్మీ అవినీతి ప్రభుత్వం కూలింది,బిజెపి ప్రభుత్వం వచ్చింది

### తెలంగాణలో 4 ఎమ్మెల్సీల సీట్లు గెల్చుకుంటాం

### మెదక్ ఎంపీ రఘునందన్ రావులిఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 09:**





మెదక్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఎంపీ రఘునందన్ రావు పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గోదావరి అంజిరెడ్డితో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో అప్ పార్టీకి ప్రజలు చుక్కలు చూపించారని అన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ కవిత పట్ట భద్రుల ఎమ్మెల్సీ నియోజక వర్గంలో అభ్యర్థులను పెట్టే దిక్కు లేకుండా పోయిందని విమర్శించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ సీసలు అమ్ముకొని శీష్ మహల్ కట్టారని శీష్ మహల్ లో కుర్చీలు ఫర్నీచర్ కు 50 కోట్లు ఖర్చు పెట్టాడని అవినీతిలో కూరుకుపోయినందున కేజ్రీవాల్ ను ఆయన సర్కార్ ను ఢిల్లీ ప్రజలు పక్కకు పెట్టారని అన్నారు.శీష మహల్‌కు సీసా మహల్ అని పేరు పెడితే బాగుండేదని కల్వకుంట్ల కవిత ఆ విషయం చెప్పనట్టుందని ఆయన వ్యంగంగా విమర్శించారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ కు మూడు అడుగుల దూరంలో ఉన్నాము.వందేళ్ళకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశంలో నామరూపాలు లేకుండా పోతుందని దుయ్యపట్టారు. తెలంగాణలో 14 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో 8000 మంది ఉద్యోగులు పదవి విరమణ చేస్తే ఒక్కరికి కూడా ఇప్పటికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని ఒక్క డిఏ కూడా ఇవ్వలేదని రేవంత్ రెడ్డికి ఢిల్లీ లాగే గుడ్డి బుద్ధి వస్తుందని ఆయన అన్నారు. తెలంగాణలో ఉద్యోగులకు డి ఏ లు ఇస్తామని చెప్పిన ప్రకటనలకే పరిమితమే తప్ప డీఏ తాలూక పైసలు అందలేదని వాపోయారు. పార్లమెంట్ మూడు అసెంబ్లీ ఎన్నికల్లో డిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డే మిగిలిందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ లో కూర్చుని లేస్తా,చేస్తా అంటున్నాడనిఆయన లేచేది లేదు.చేసేదిలేదని పాత కాలంలో నాటకాలు, డ్రామాలలో ఆడే బుడ్డేన్ ఖాన్ కథ లెక్క కేసీఆర్ తీరు వుందని ఆయన వ్యాఖ్యానించారు. మండలాలవారిగా,గ్రామాలలో బూత్ స్థాయిలో ఎన్ని ఓట్లు ఉన్నాయో వారిని కలిసి పిలిపించుకొని సమావేశాలు ఏర్పాట్లు చేసి పట్టభద్రుల ఎమ్మెల్సీ,టీచర్ ఎమ్మెల్సీ స్థానాన్ని కనీసం కైవసం చేసుకునేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.మెదక్, అదిలాబాద్,నిజామాబాద్ కరీంనగర్ 4 పార్లమెంట్ స్థానాలు బిజెపి వాళ్లు ఎంపీలుగా ఉన్నారు. ఎమ్మెల్సీలు కూడా బిజెపి అభ్యర్థులను గెలిపించుకుంటే అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.బూత్ స్థాయి నుంచి పట్టభద్రులు,టీచర్స్ ఓటర్లను గుర్తించాలని ప్రతి ఒక్కరు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బిజెపి అభ్యర్థిని గెలిపించేలా ఇప్పటినుంచే కృషి చేయాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు మాల్దాస్ మల్లేష్ గౌడ్,బిజెపి నియోజక వర్గ ఇన్చార్జి పంజా విజయ్ కుమార్,బిజెపి జిల్లా సెక్రెటరీ ఎమ్ ఎల్ ఎన్.రెడ్డి,బిజెపి జిల్లా కోశాధికారి బైండ్ల సత్యనారాయణ,బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, బిజెపి మహిళ జిల్లా అధ్యక్షురాలు బెండ వీన, నల్లాల విజయ్,మధు,శివ, ప్రభు,శివకుమార్ తోపాటు మెదక్ జిల్లాలోని మండలాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు నీరాజనం

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు నీరాజనం
- మద్దతు ప్రకటించిన ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్
- హుజూరాబాద్, జమ్మికుంట, సిద్దిపేటలో ఆత్మీయ సమ్మేళనాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

కరీంనగర్ నిజమాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు నీరాజనం పట్టారు. ఆదివారం ఆయన హుజూరాబాద్, జమ్మికుంట, సిద్ది పేటలో నిర్వమించిన ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. ఈ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో ఎక్కడ లేని ఎలక్షన్లు చూసిన , బై ఎలక్షన్లను బైపాస్ సర్జరీ చేసిన పట్టభద్రులు ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా ఒక ఓటుకు పదివేల చొప్పున మిమ్మల్ని ప్రలోభలకు గురిచేసినప్పటికి అప్పుడున్న ప్రభుత్వానికి బుద్ధి చేప్పిన నేపథ్యం జమ్మికుంట, హుజూరాబాద్ ప్రాంతవాసులకు ఉంది. ఇప్పుడు కూడ మీ తీర్పు అదే రూపంలో, అదే కోణంలో పునరావృతం కావాలన్నారు.పట్టభద్రులకు అనేక సమస్యలున్నాయి. విద్యావ్యాపారం చేసే వారికి పట్టభద్రుల సమస్యలపై ఎలాంటి అవగాహన లేదు. తమ విద్యావ్యాపారాన్ని పెంచుకోవడానికి, పేద, మధ్యతరగతి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేసి సంపాధించిన ఆస్తులను కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రుల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తన విద్యాసంస్థలో పని చేస్తున్న వారికి తక్కువ జీతాలు ఇస్తు వారి పొట్టలు కొడుతూ వెట్టిచాకిరి చేయించుకున్న వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రులు, నిరుద్యోగుల గురించి, వారి సమస్యల గురించి మాట్లాడడాన్ని ఆయన ఎద్దేవా చేసారు.

విద్యారంగ ప్రొఫెసర్‌గా పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉండి వారి సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా మారి ఈ ఎన్నికల బరిలో నిలిచిన తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. మీరు ఉన్నరనే భరోసాతో తన 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాన ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచాన్నారు, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా విద్యా వ్యాపారంలో కోట్లాది రూపాయలు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు నిరుద్యోగులు, పట్టభద్రుల గురించి మాట్లాడుతున్నరని వారి కపట మాటాలు నమ్మిమోసపోవద్దాన్నారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తాను రాజకీయాల్లో నూతన ఉరవడి సృష్టించేందుకు, ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు ప్రసన్న హరి కృష్ణ వెల్లడించారు. మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యలను పరిష్కారానికి నిత్యం పోరాటం చేయడానికే ముందుకు వచ్చిన తనను మీలో ఒక్కడిగా ఆదరిస్తునందుకు సర్వదా రుణ పడి ఉంటాన్నారు. మీ సమస్యల పరిష్కరానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని, మీ సమస్యలను పరిష్కరింపచేస్తు



పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిత్యపోరాటం చేసే తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి ఆదరించాలని కోరారు. ఈ సమ్మేళానాల్లో హుజూరాబాద్ , జమ్మికుంట మరియు సిద్దిపేట స్థానిక పట్టభద్రులు , హరికృష్ణ టీమ్ సభ్యులు, నిరుద్యోగులు, భారీ సంఖ్యలో పాల్గోని ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించారు.

# నిరుపేద వైశ్య కుటుంబానికి అండగా నిలిచిన కంచర్ల బాలకిషన్ గుప్తా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి.

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ సేవా తత్పరులు , ప్రముఖ వ్యాపారవేత్త కంచర్ల బాలకిషన్ గుప్తా ఈరోజు నిరుపేద వైశ్యులు అయినా మెదక్ పట్టణానికి చెందిన ఎర్రం శెట్టి భానుచందర్ తల్లి లాశ్విక ల కుమారుడు 18 నెలల బాలుడు ప్రాణాంతకమైన బ్లడ్ క్యాన్సర్ తో పోరాడుతున్నాడు . ఇది చూసి చెల్లించిన బాలకృష్ణ గుప్తా వైద్య ఖర్చుల సహాయ నిమిత్తం 11000 ల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లాలింగంపేట్ మండల కేంద్రంలో ఈరోజు లింగంపేట్ వైశ్య సంఘం మండల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామరెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకృష్ణ గుప్తా . కంచర్ల బాలకిషన్ సభ అధ్యక్షతన అధ్యక్షన మొదటగా అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. లింగంపేట్ మండల నూతన కార్యవర్గం సభ్యులుగా. ప్రెసిడెంట్:-బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్ గుప్త . జనరల్ సెక్రెటరీ:-జక్సాని ప్రవీణ్ గుప్తా . ట్రెజరర్:-చింతగారి సంతోష్ కుమార్ గుప్తా . లను ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది . ఆ తర్వాత జిల్లా వైశ్య సంఘం సభ్యులకు ఎవరికి ఏ ఆపద వచ్చినా తక్షణమే తన స్పందిస్తానని జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలకృష్ణ గుప్తా తెలపడం జరిగింది. ఆ తర్వాత కంచర్ల బాలకృష్ణ గుప్తా నుఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడివాయి వైశ్య సంఘం సభ్యులు, నాగిరెడ్డిపేట్ వైశ్య సంఘం సభ్యులు జిల్లా పిఆర్ఓ శైలేందర్ పాల్గొనడం జరిగింది.

# నారాయణఖేడ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా జర్పుల లక్ష్మి తిరుపతి

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతి**

**అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తా**



దేవరకొండ నీలగిరి వార్త

కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం నారాయణ్ ఖేడ్ నియోజకవర్గం ఇంచార్జిగా డిండి మండలం ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతిని నియమించిన రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డి కి, రాష్ట్ర ఇంచార్జి సురభి కి, ఖాలీద్ కి ఈ సందర్భంగా జర్పుల లక్ష్మీ తిరుపతి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రాష్ట్ర యువజన సంఘం యువజన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# "ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం"



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 9

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీ లో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో ఈవిఆర్ డిగ్రీ 1999 నుంచి 2002 వరకు విద్య నభ్యసించిన. పూర్వ విద్యార్థులు.ఇటీవల సమ్మేళన కార్యక్రమంనిర్వహించి,నాటి నుంచి నేటివరకువివిధ ప్రాంతాలలోఉద్యోగవ్యాపార వాణిజ్యవ్యవసాయరంగాలలో ఉన్నవారు అంతా కలిసి ఒక గ్రూపుగాఏర్పడి.సమాజానికి. తమ వంతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి. ఏదో ఒక రకంగా సహాయసహకారాలు అందించాలన్న దృక్పథంతో. నేడు ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకు వారిఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,ఇలాంటి ఆశ్రమాలలో ఉన్న నిరాధారణకు గురైన అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్న వితరణ కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో తమ తమ గృహాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా. ఇలాంటి ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమం తో పాటు వారికి అవసరమైన వివిధ రకాల సదుపాయాలను కల్పిస్తామని భవిష్యత్తులో ఈ ఆశ్రమానికి మా గ్రూపు సభ్యుల ద్వారానా. అవకాశమున్నంతవరకు మాసహాయ సహకారాలు అందిస్తామని అలాగే ప్రతి ఒక్కరు సామాజిక సేవాదృక్పథంతో ముందుకు వచ్చి.సమాజసేవలో ముందుండాలనిఅన్నారు.ఇంకా ఈకార్యక్రమంలో బొడ్డు శ్రీనివాసరావు, పోకల వీరబాబు, మల్లు సురేందర్ రెడ్డి, సిహెచ్ కిషోర్ కుమ్మరి శేషగిరి, పసుపులేటి నాంచారయ్య, నరసింహచారి మరియుసామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, యలమంచిలి శ్రీనివాసరావు. ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, తదితరులుపాల్గొన్నారు.

# రేణుకాఎల్లమ్మదేవి 20వ వార్షికోత్సవ వేడుకలు



**విద్యుత్ దీపాలతో విరాజిల్లుతున్న దేవాలయం**

**బోనాల ఉత్సవాలతో అమ్మవార్లకు ఘనంగా సంబరాలు**

**ముఖ్య అతిథి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 09:

శ్రీ మాత రేణుకా ఎల్లమ్మదేవి ఆలయ 20 వ వార్షికోత్సవ వేడుకలకు దేవాలయం ముస్తాబైంది. హవేలి ఘనపూర్ మండలం కుచన్ పల్లి గ్రామంలోని శ్రీ మాత రేణుకాదేవి వింశతి ఆలయంలో మూడు రోజుల పాటు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గౌడ సంఘం నేతలు అన్ని ఏర్పాట్లు చేశారు.దేవాలయా న్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మొదటి రోజు దుర్గమ్మ,పోచమ్మ,నల్ల పోచమ్మ అమ్మవార్లకు గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు గ్రామంలోని ప్రతి ఇంటింటా బోనాలతో డప్పు చప్పుల్లతో,బ్యాండ్ వాయు ద్యాలతో,పోతరాజుల నృత్యాలతో,శివసత్తుల ఆటపాటలతో వెళుతూ అమ్మవార్లకు బోనాలను ఆడ పడుచులు ఎత్తుకొని అమ్మవార్లకు బోనాలను ఘనంగా సమర్పిస్తారని గౌడ సంఘం అధ్యక్షులు దమ్ము వెంకటేశం గౌడ్,వీరప్పగారి వెంకట్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ జాండకాడి దేవ గౌడ్, వీరప్ప గారి యాద గౌడ్ లు తెలిపారు.అనంతరం సోమవారం రోజు సుప్రభాతం, దీపారాధన, గణపతి పూజ, మహాభిషేకము,అలంకరణ, మంగళ హారతి, మంత్ర పుష్పాలతో పాటు గ్రామ దేవతలకు బోనాల ఊరేగింపు జరిపారు.అలాగే శ్రీ రేణుకాదేవి కళ్యాణంతో పాటు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పణ,తీర్థ ప్రసాద వితరణ,అన్నదాన కార్యక్రమం ఉంటుందని గౌడ సంఘం అధ్యక్షులు తెలిపారు. మంగళవారం శ్రీ రేణుకమాత (ఎల్లమ్మ) బోనాలు ఊరేగింపు జరుపుతారు. అలాగే మూడు రోజుల పాటు రాత్రి 9 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఒగ్గు కథలు చెప్తారని అన్నారు.ఈ అమ్మవార్ల వేడుకలకు హవేలి ఘనపూర్ మండలంలోని ఆయా గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గౌడ సంఘం ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు.గ్రామదేవతల ఆలయాలకు విద్యుత్ దీపాలతో విరాజిల్లుతున్న దేవాలయం అలంకరణ భక్తులకు సందడిగా మారింది.

# ఓం శ్రీ వాసవి కోటి నామ లిఖిత జప యజ్ఞ పుస్తకాలు ఆవిష్కరణ



నీలగిరి వార్త, సూర్యాపేట:-

శ్రీ వాసవి మాత అనుగ్రహంతో విశ్వశాంతి, అందరికి ఆరోగ్యం, ఆర్యవైశ్యుల ఐక్యత కొరకు ఓం శ్రీ వాసవి కోటి లిఖిత జప యజ్ఞం చేయ తలపెట్టినట్లు శ్రీ వాసవి మాత సేవా సమితి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఈగా దయాకర్ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి శాంతి ధామం, పెనుగొండ క్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ ప్రజ్ఞానంద సరస్వతీ స్వామీజీ వారి కరకమలంములచే శనివారం పెనుగొండ శాంతి ధామం దేవస్థానంలో ఓం శ్రీ వాసవి కోటి నామ లిఖిత జప యజ్ఞ పుస్తకాలను స్వామి వారి స్వహస్తములచే ఆవిష్కరించినట్లు తెలిపారు. ఆర్యవైశ్య కుల గురువు శాంతాశ్రమ మాఠాధిపతి శ్రీ శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ హలధిపూర్, కర్ణాటక వారి ఆశీర్వాదం కూడా తీసుకున్నట్లు తెలిపారు. శ్రీ వాసవి మాత భక్తులకు ఓం శ్రీ వాసవి కోటి నామ లిఖిత జప యజ్ఞం పుస్తకాలు ఉచితంగా అందచేస్తామని తెలిపారు. స్వామి వారు ఓం శ్రీ వాసవి అమ్మ వారి పంచాక్షరీ మంత్రం వ్రాసిన వారికి అన్ని శుభములు కలుగుతాయని ఆశీర్వదించారని తెలిపారు. లిఖిత జపం వ్రాయుటకు ఆసక్తి ఉన్న వారు తెలిపితే పుస్తకాలను అందచేస్తామని తెలిపారు. కోటి లిఖిత జపం వ్రాయుట పూర్తి అయిన తర్వాత భక్తుల సహకారంతో జప యజ్ఞం నిర్వహిస్తామని తెలిపారు. గతం లో సూర్యాపేట పట్టణం లో జిల్లాలోని, రాష్ట్రంలోని పలు పట్టణంలలో భక్తుల సహకారంతో శ్రీ వాసవి మాత జీవిత చరిత్ర ఇంటింటా పారాయణం, కరోనా సమయంలో శ్రీ వాసవి మాత కోటి నామ జపం చేసి యజ్ఞం నిర్వహించామని తెలిపారు.

# వడ్లకొండ కృష్ణ(బంటి)ని హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి



**సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్. భద్రయ్య**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలో వడ్లకొండ కృష్ణ (బంటి) ను కుల దురంకార హత్యకు పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలని సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీపిటిఎఫ్ కార్యాలయంలో" కుల, మతాంతర ప్రేమ వివాహాలలో పరువు హత్య ను నివారించడం ఎలా" అనే అంశంపై ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంటి కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. బంటి భార్య భార్గవి కి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కుల, మతాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం రక్షణ చట్టం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989 ని అమలు చేయాలని కోరారు. వంటి హత్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలన్నారు. కుల, మతాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు తక్షణ సహాయం కింద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంద జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, రేపాక లింగయ్య, షేక్ కరీం, ఎస్.కె ఉమర్, పి వీరన్న, కునుకుంట్ల సైదులు, పోలబోయిన కిరణ్ ,గుండు వెంకన్న, బుద్ధ సత్యనారాయణ, అనంత భాస్కర్, నామ నాగయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కొండమీది గురవమ్మ పార్థివదేహానికి పూలమాలేసి నివాళులు

**మునగాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ"**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 9

మునగాల: పెన్ పహాడ్ మండలం చీదళ్ళ గ్రామంలో, పెద్ద మాదిగ అయినటువంటి కొండమీది గురుపాదం కొండమీది వెంకన్న గారి తల్లి కొండమీది గురవమ్మ గారిపార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ.ఈకార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మునగాల మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ.తో పాటు లైన్ మెను గుడిపాటి వెంకటేశ్వర్లు,కొండమీది లచ్చయ్య, నందిగామ పాపయ్య, జనార్ధన్, బచ్చలకూరి బిక్షం, (ఎల్.ఎల్.బి) న్యాయవాది బచ్చలకూరి బిపాషా, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని కొండమీది గురవమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించడం జరిగింది.

# అడ్విలింగాల్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి ఎకరం భూమిని దానం చేసిన ముప్పిడి కుటుంబ సభ్యులు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ సమీపంలో ఉన్న అడవిలింగాల్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు స్వర్గీయ ముప్పిడి చిరంజీవులు గుప్తా, స్వర్గీయ ముప్పిడి సుదర్శన్ గుప్తా పాఠశాల నిర్మాణం కొరకు ఎకరం భూమిని వీరాళంగా దానం చేయడం జరిగింది. కానీ దాతలకు తగు గుర్తింపు ఇవ్వాలని పలువురు సూచించడం జరిగింది.

# జమీల్ హైమద్‌కు జాతీయ సేవా పురస్కారాన్ని అందజేసిన ఎమ్మెల్యే: పత్తిపాటి పుల్లారావు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజు చిలకలూరిపేటలో నిర్వహించిన జాతీయ సేవా పురస్కారం 2025 కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్‌కు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు,ఆంధ్రప్రదేశ్ పర్యావరణ నిర్వహణ కార్పోరేషన్ చైర్మన్ పొలంరెడ్డి దినేష్ రెడ్డి లు అందజేయడం జరిగింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ,వ్యక్తిగతంగా 27 సార్లు రక్తదానం చేయడమే కాకుండా,అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సకాలంలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నందుకు గాను జమీల్ హైమద్‌కు ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగింది.ఈ అవకాశాన్ని కల్పించిన కామారెడ్డి రక్తదాతల సమూహానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



నీలగిరి వార్త, కొండమల్లెపల్లి:

ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం కొండమల్లెపల్లి మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేసాని లింగారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసిరామ్, మాజీ వార్డు సభ్యులు సత్యం, వడ్త్యా బాలు, జోహార్ లాల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మద్దిరాల నీలగిరి వార్త ఫిబ్రవరి 10

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది మండల పరిధిలోని జి కొత్తపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల ఉపేందర్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశానుసారం ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపేందర్ కుటుంబాన్ని పరామర్శించి 5000 ల రూపాయలు గ్రామ శాఖ అధ్యక్షులు చింతల వెంకటేశ్వర్ల చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ బొబ్బిలి వెంకన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ అధ్యక్షులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటీసీ కార్మిక సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన కనకమేడల హరి ప్రసాద్‌కి గణ సన్మానం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

కొన్ని రోజుల క్రితం సారపాక లోని ఐటిసి కార్మిక సంఘం ఎన్నికల్లో గెలుపొందిన కనకమేడల హరిప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఈరోజు భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బూర్గంపాడు లో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం తెలుగుదేశం నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. తెదేపా జాతీయ అధికార ప్రతినిధి, టీటీడీ సభ్యులు నరసింహులు గారిని, కనకమేడల హరిప్రసాద్ ని, పోటు రంగారావు ని శాలువాలతో సత్కరించి గజమాలతో సన్మానం చేశారు. సన్మాన కార్యక్రమానికి ఐటీసీ కార్మికులు తెదేపా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భద్రాచలం నుంచి సన్మానం చేసిన వారిలో తెలుగుదేశం నాయకులు కొడాలి శ్రీనివాస్, అబ్బినేని శ్రీనివాస్, తాళ్లూరి చిట్టిబాబు, రమేష్, కోటి వెంకటేశ్వర్లు, కొడాలి చంటి, తదితరులు ఉన్నారు.

## బినామీ కాంట్రాక్టు ముసుగులో ఉండి ఆదివాసీ నాయకులపై దాడికి ఉసి గోలపడం అవివేకం



నీలగిరి వార్త ప్రతినిధి

చర్ల మండలం కొయ్యూరు పంచాయతీ పరిధిలోగల కొయ్యూరు ఇసుక ర్యాంపు నిర్వ హణ కొరకు ది7/2/25 న శుక్రవారం నాడు జాయింట్ సర్వే నిర్వహించి రెవెన్యూ బోర్డర్ సరిహద్దులు ఏర్పాటు చేయుటకు రెవెన్యూ ఇరిగేషన్ మైనింగ్ అధికారులు ర్యాంపు ప్రదేశంలోకి అధికారులు వస్తే అధికారులను కొంతమంది అడ్డగించి సర్వే నిర్వహించుటకు వీలులేదని వాదనలకు దిగారని ఆ సమయంలో అక్కడున్న ఆదివాసి నాయకులు కల్పించుకొని మాట్లాడడానికి ప్రయత్నం చేస్తుంటే కొంతమంది కుట్ర పూరితంగా చుట్టుముట్టి దాడి చేయడానికి ప్రయత్నం చేశారని గోండ్వానా సంక్షేమ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అన్నారు.
కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో గల అన్ని గ్రామాల ప్రజలకు సొసైటీ సభ్యత్వం ఉన్న ఆదివాసులకు తగు న్యాయం జరగాలనే సంకల్పంతో ఆదివాసీ నాయకులు కృషి చేస్తున్నారని అది గిట్టని వారు
ఒకరిద్దరు స్వార్థం వలన కలిసి మెలిసి అన్నదమ్ములా ఉంటూ ఆప్యాయతంగా పిలుచుకుంటున్న ఆదివాసులను గ్రూపులుగా విడదీసి ద్వేషాలు రగిలుస్తున్నారని ఇలాంటి రాజకీయాలు ఆదివాసులపై ప్రయోగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.
అధికారులు వాస్తవా రికార్డుల ప్రకారంగా ముందుకు వెళ్లాలని అన్నారు. దుబ్బ దశరమ్మ. తే ల్లం సుశీల ఇర్ప సారమ్మ కారం ముత్యాలు ఇర్ప స్వరూప ఇర్ప ప్రకాష్ పాల్గొన్నారు.

## అత్యంత మహిమాన్వితమైన దేవుడు బాలనగర శ్రీ వెంకటేశ్వర స్వామి




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని బట్టల బజార్ లో గల బాలనగర శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఒక చారిత్రకమైన దేవాలయం. వందల సంవత్సరాల క్రితం కాకతీయుల కాలం నాటి ఈ మహిమాన్వితమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం జిల్లా నలుమూలల తో పాటు రాష్ట్రవ్యాప్తంగా తెలియని వారు ఎవరు ఉండరు. .దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఈ ఉత్సవాలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు.ముఖ్యంగా ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, బ్రహ్మోత్సవాలు, పవిత్ర ఉత్సవాలు, రథోత్సవాలు ,ఏకాదశ మొదలైన ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయానికి సేవ చేసేందుకు అందరిలో దైవచింతన కలిగించేందుకు ప్రధానంగా 6 సేవాసమితులు ఏర్పడ్డాయి.అందులో శ్రీ వేంకటేశ్వర సేవా సమితి -1. శ్రీ వెంకటేశ్వర సేవా సమితి-2 .శ్రీవారి ఉత్సవ సేవా సమితి .అలాగే పవిత్రోత్సవ సేవా సమితి.సుప్రభాత సేవా సమితి .స్థపన సేవాసమితి . వందలాది మంది సభ్యుల తో కూడినటువంటి ఈ సేవా సమితులు తాము ప్రతినెల సంఘాలను నిర్వహిస్తూ అందులో డబ్బులు జమ చేయడంతో పాటు లోన్ల ద్వారా ఎవరైనా డబ్బులు తీసుకుంటే ఆ వచ్చే వడ్డీ తోపాటు అవసరమైతే అసలు కూడా కలిపి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తోడ్పాటు అందిస్తున్నారు. అంతేకాకుండా శ్రీనివాస పద్మావతి లడ్డు ప్రసాద వితరణ సేవా సమితి ట్రస్ట్ కూడా ఇందులో ఉంది.ఈ ట్రస్ట్ ద్వారా ప్రతి శనివారం లడ్డులు భక్తులకు అందించడం జరుగుతుంది. ఈ చారిత్రకమైనటువంటి.ఆలయంలో ప్రధానంగా గోదాదేవి, రామానుజల వారు, ఆండాళ్ అమ్మవారు, గరుత్మంతుడు, హనుమాన్ ,సుబ్రహ్మణ్యస్వామి మొదలైన దేవతామూర్తులు ఉన్నారు.అదేవిధంగా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఇటు సేవా సమితి సభ్యులే కాకుండా దాతలు ఎంతగానో తోడ్పాటు అందిస్తున్నారు.ఇందులో భాగంగా ఇటీవల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుమారు 15 నుంచి 20 లక్షలు తో కూడిన రెండు రథాలను తయారు చేయించి దేవాలయానికి అప్పగించడం జరిగింది.గత 12 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడమే కాకుండా మిగతా ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహిస్తూ స్వామివారి సేవలో నిరంతరం తరిస్తున్నారు. వివిధ సేవా సమితుల సభ్యులు దాతలు భక్తులు. ఆలయంలో నిరంతరం విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణాలను నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మికమైన భావన కలిగేలా కృషి చేస్తున్న సభ్యుల దాతల సేవలు మరువలేనివి..

## ఖమ్మం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 9

.స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
స్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్ గా తీసుకోవాలి
.కష్టపడే కార్యకర్తలకు ఎన్నికల్లో ప్రాధాన్యం
కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు గౌరవం కల్పించే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చింది
..ప్రజామోదం ఉన్న నేతలను ఎన్నికల్లో ఎన్నుకోవాలి
తల్లి లాంటి పార్టీ కోసం ఎలాంటి ద్రోహం లేకుండా నాయకులు పని చేయాలి
.సొంత పార్టీలో ఉండి క్రమశిక్షణ తప్పిన వారిని ఉపేక్షించం
గ్రామ పంచాయితీల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలీ
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు
కేంద్ర ప్రభుత్వం సహకారం లేక పోయినా సీఎం రేవంత్ గుండె ధైర్యం తో పాలన చేస్తున్నారు.
.స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ



విజయం సాధించాలి.
.అరాచకం లేని ఖమ్మం ప్రగతిశీల ఖమ్మం కాంగ్రెస్ పాలనలో
మున్నేరు వరద గండం లేకుండా శాశ్వత పరిష్కారం
.స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ నిర్ణయం మేరకు కమిటీలు పని చేయాలి.

## హైటెక్స్‌లో కిసాన్ వ్యవసాయ ప్రదర్శనను సందర్శించిన వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్




నీలగిరి వార్త ప్రతినిధి

ఫాం మెకనైజేషన్ మీద ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో రైతులు పెద్ద యెత్తున పాల్గొన్నారు .మహారాష్ట్ర కి చెందిన సగుణ బాగ్ గారు బంజరు భూమి నీ సారవంతమైన భూమి గా మార్చిన వైనం అందరినీ ఆకట్టుకుంది.హైటెక్స్‌లో కిసాన్ వ్యవసాయ ప్రదర్శన 2025 %-% ముఖ్య ఉద్దేశాలు %ఉ% సందర్శించిన వ్యవసాయ కమిషన్
హైటెక్స్ హైదరాబాద్ లో జరుగుతున్న "కిసాన్ వ్యవసాయ ప్రదర్శన" ప్రధానంగా రైతులకు, వ్యవసాయ నిపుణులకు, పరిశ్రమలకు మరియు శాస్త్రవేత్తలకు ఒక వేదికగా నిలుస్తుంది.
ప్రదర్శన ముఖ్య ఉద్దేశాలు:

1. నూతన వ్యవసాయ సాంకేతికతల పరిచయం %-% డ్రోన్స్, ఐఓటీ, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు.
2. సేంద్రియ మరియు సహజ సాగు పద్ధతుల ప్రచారం %-% జీరో బడ్జెట్ ఫార్మింగ్, ఎకో ఫ్రెండ్లీ టెక్నాలజీ.
3. రైతులకు మార్కెట్ లింకేజెస్ కల్పించడం %-% రైతు ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు అనుసంధానం చేయడం.
4. వ్యవసాయ రుణాలు %ఉ% ప్రభుత్వ పథకాల



అవగాహన %-% రైతు బంధు, రైతు బీమా, పంటల బీమా వంటి పథకాల ప్రచారం.
5. వృక్ష సంరక్షణ %ఉ% ఆధునిక సాగు విధానాలు %-% అధిక దిగుబడి ఇవ్వగల విత్తనాలు, అధునాతన సాగు పద్ధతులు.
6. వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ విధానాలు %-% తక్కువ నీటితో అధిక దిగుబడికి ఉపయోగపడే పద్ధతులు.
7. వ్యవసాయ యంత్రాంగ ప్రదర్శన %-% ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ఆటోమేటెడ్ వ్యవసాయ పరికరాల డెమో.

రైతులందరికీ ఉచిత క్యూఆర్ కోడ్ రూపంలో ఎంట్రీని అన్ని రకాల వ్యవసాయం పరికరాలను ఎగ్జిబిషన్లో ఉండటం గమనార్హం.
ఇలాంటి ఎగ్జిబిషన్‌లో జిల్లా కేంద్రాల్లో భవిష్యత్తులో తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని నిర్వాహకులు చెప్పడం జరిగింది .రైతులు ఎగ్జిబిషన్ కచ్చితంగా సందర్శించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## 2వసారి స్టేట్ లెవెల్ ఎగ్జామ్‌కు సెలెక్టైన అరవింద స్కూల్ విద్యార్థులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 8 మంది ఆదివారం ఖమ్మం పట్టణ శివారులోని స్వర్ణ భారతి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ స్టేట్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్ వ్రాశారు. గత నవంబర్ నెలలో జరిగిన స్టేట్ ఫస్ట్ లెవెల్ ఎగ్జామ్ కు పాఠశాల నుండి 41 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరు కాగా 8 మంది స్టేట్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్ కు ఎంపిక అయ్యారు. వారిలో బి రిషిత, ఆర్ భవిత శ్రీ, ఎన్ విజయ లక్ష్మి, ఎస్ సంకీర్తన, ఎస్ శాలిని, కె రితిక్ శ్రేయేష్, కె సుశాంత్, ఎన్ కార్తికేయ లు ఉన్నారు. ఈ పోటీ పరీక్షలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి 125 పై చిలుకు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వరుసగా 2వసారి కూడా స్టేట్




లెవెల్ ఒలంపియాడ్ ఎగ్జామ్ కు సెలెక్ట్ అయ్యారని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం ద్వారా మాత్రమే సాధ్యమైందని అన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా కుంభాభిషేక పూజలు నిర్వహించిన మంత్రులు



భూపాలపల్లి నీలగిరి వార్త.

భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత నిర్వహించిన మహా కుంభాభిషేకంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి పాల్గొన్నారు. వేద పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య శృంగేరి పీఠానికి సంబంధించిన తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తుల రాకతో మహాకుంభాభిషేకం జరుగుతున్నంత సేపు ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో



మారుమోగింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద వెలసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం ప్రాచీనమైనది, ప్రాశస్త్యమైనదని అన్నారు. ముక్తేశ్వర, కాళేశ్వరులు కొలువైన దేశంలోనే ఏకైక దేవస్థానం తెలంగాణలో వుండటం మన అదృష్టమని అన్నారు. రాబోయే రోజుల్లో మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది పుష్కరాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులతో మంత్రి సురేఖ మాట్లాడారు. పలువురు కోరిక మేరకు వారితో సెల్ఫీలు దిగారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్జేసీ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పై ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన యువత



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

జఫర్ గడ్ మండలం తిడుగు గ్రామ యువకులు, నాయకులు గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా తిడుగు నుండి గర్మిళ్లపల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు, చెక్ డ్యామ్ నిర్మాణం, అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తిడుగు నుండి గర్మిళ్లపల్లి వరకు రోడ్డుకు ఇప్పటికే తాత్కాలిక మారమ్మత్తులు చేపట్టినట్లు, శాశ్వత బీటి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు త్వరలోనే మంజూరు వస్తుందని తెలిపారు. గ్రామంలో ఓపెన్ జిమ్ అంతర్గత సిసి, రోడ్లు, డ్రైనేజిల నిర్మాణానికి సైతం అతిత్వరలోనే మంజూరు హామీ ఇచ్చారు. దింతో గ్రామ యువకులు, నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరూరి తల్లికి శ్రద్ధాంజలి ఘటించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు. ఆరూరి రమేష్ తల్లి వెంకటమ్మ మరణ వార్త విని వారి గృహమును కెళ్ళి వారి చిత్రపటానికి నివాళు లర్పించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

## డ్రగ్స్ రహిత తెలంగాణ జర్నలిస్ట్ (టి ఎస్ జె యు) టూ కే రన్ పోస్టర్ ఆవిష్కరించిన రాజనాల శ్రీహరి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ స్టేట్‌హెజిర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం చేపట్టబోతున్న 12 వ తేదీ ఉదయం 7:00 గంటలకు పోచమ్మ మైదాన్ జంక్షన్ నుంచి కె ఎం సి వరకు చేపట్టిన 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ సాప్ డైరెక్టర్ రాజనాల శ్రీహరి.

## ఉపయోగంలో లేని మణుగూరు గిరిజన ఆదివాసీ భవనం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఏజెన్సీ ప్రాంతం అయినటువంటి మణుగూరు మండల పరిధిలో ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయా కలయిక కోసం, ఆదివాసీల అవగాహన సదస్సులు, సమావేశాలు, ఇతర కార్యకలాపాల కోసం ఐ టి డి ఏ ఆధ్వర్యంలో.. నిర్మించిన ఆదివాసీ గిరిజన భవనం , ఆదివాసీలకు పూర్తి స్థాయిలో అప్పజెప్పకుండా కేవలం పేరుకే కట్టినట్లు గా భవనం నిర్మించి.. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఐ టి డి ఏ పర్యవేక్షణలో ఉంచి, స్థానిక ట్రైబల్ హాస్టల్స్ కంబైన్డ్ చేసి సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రమే బాధ్యత అప్పజెప్పడం జరిగింది. ఇందుమూలంగా ఆదివాసీల కార్యక్రమాలు.. సమావేశాలు ఏ ఇతర కార్యకలాపాలు కూడా ఆ ఆదివాసీ గిరిజన భవనం ఉపయోగ పడటం లేదు. నిత్యం తాళాలు వేసి వెలవేలబోతూ ఉండటం గమనార్హం. ఏదైనా సందర్భం బట్టి ఆ భవనం కావాలని కోరితే మాత్రం గత సంబంధిత బాధ్యత వహించిన అధికారులు ఆదివాసీ భవనం మెయింటినెన్స్ కు 10000-/, 15000/- రూపాయలకు ఇస్తూ.. ట్రైబల్ హాస్టల్స్ కు ఖర్చు పెడుతున్నాము, ఈ భవనంకు సంబంధించిన ప్రతీది హాస్టల్ పిల్లలకు పెడుతున్నామని, ఈ భవనం యొక్క బాధ్యత మాకే ఐ టి డి ఏ వారు అప్పజెప్పారని వెల్లడించడం విశేషం.
ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా.. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు ఈసం సూరిబాబు, డివిజన్ జాయింట్ కార్యదర్శి పూనెం రమేష్, మణుగూరు మండల అధ్యక్షుడు సోలం హరిశంకర్, ప్రధాన కార్యదర్శి మడి రమేష్, కార్యదర్శులు కోండ్రు నాగేందర్, వాడ రాంబాబు, కంగల ప్రవీణ్, గనిబోయిన రాము, గనిబోయిన నాగరాజు, కంగల అశోక్, మడకం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.